ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 18.09.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. విదేశీ విరాళాల నియంత్రణ సవరణ బిల్లు – 2026 పై ఏర్పాటైన సంయుక్త పార్లమెంటరీ కమిటీ JPC మొదటి సమావేశం ఈరోజు న్యూఢిల్లీలో జరుగుతుంది.

2. రైతుల ప్రయోజనార్థం శాస్త్రీయ ప్రణాళికను రూపొందించాలని శాస్త్రవేత్తలకు కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ పిలుపునిచ్చారు.

3. భూటాన్ అభివృద్ధి లక్ష్యాలు , ప్రాధాన్యతలకు భారత్ మద్దతు ఇస్తోందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ తెలిపారు.

4. జపాన్, నిషిన్‌లోని కోరోగి అథ్లెటిక్ పార్క్ వేదికగా జరుగుతున్న 2026 ఆసియా క్రీడల్లో భారత మహిళల క్రికెట్ జట్టు ఈరోజు జపాన్ తో తలపడుతుంది.

**JPC – FCRA**

విదేశీ విరాళాల నియంత్రణ సవరణ బిల్లు – 2026 పై ఏర్పాటైన సంయుక్త పార్లమెంటరీ కమిటీ JPC మొదటి సమావేశం ఈరోజు న్యూఢిల్లీలో జరుగు తుంది. ఈ సమావేశంలో బిల్లులోని నిబంధనలు, ప్రతిపాదనలపై హోం మంత్రిత్వ శాఖ అధికారులు కమిటీకి సమగ్ర వివరణ ఇస్తారు. విదేశీ విరాళాల వినియోగంలో పారదర్శకత , జవాబుదారీతనాన్ని మరింత పెంచే లక్ష్యంతో 2010 నాటి విదేశీ విరాళాల నియంత్రణ చట్టానికి సవరణలు చేస్తూ ప్రభుత్వం ఈ బిల్లును తీసుకొచ్చింది. ఈ బిల్లును క్షుణ్ణంగా పరిశీలించేందుకు గాను పార్లమెంటు ఉభయ

సభలు ఆగస్టు 12న దీనిని జేపీసీకి పంపేందుకు ఆమోదం తెలిపాయి. లోక్‌సభ స్పీకర్ నామినేట్ చేసిన 21 మంది లోక్‌సభ సభ్యులు, రాజ్యసభ ఛైర్మన్ నామినేట్ చేసిన 10 మంది రాజ్యసభ సభ్యులతో కలిపి మొత్తం 31 మంది సభ్యులతో ఈ కమిటీ ఏర్పాటైంది. బీజేపీ ఎంపీ సంజయ్ జైస్వాల్ ఈ కమిటీకి అధ్యక్షత వహిస్తున్నారు.

NSD

**శివరాజ్ సింగ్**

రైతుల ప్రయోజనార్థం శాస్త్రీయ ప్రణాళికను రూపొందించాలని శాస్త్రవేత్తలకు కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ లో ఈరోజు జరిగిన దక్షిణాది జోనల్ వ్యవసాయ సదస్సు-2026లో మంత్రి మాట్లాడుతూ ... దేశ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుంటూ అత్యుత్తమ సంస్కరణలు తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. రైతుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు , ఆహార భద్రత కల్పించేందుకు సంబంధిత రాష్ట్రాల ఉత్తమ విధానాలను అనుసరిస్తామన్నారు. రైతు కేవలం "జీవన్ దాత" మాత్రమే కాదని , దేశానికి "భాగ్య దాత" కూడా అని శివరాజ్‌సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి భగీరథ్ చౌదరి, తెలంగాణ వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఏపీ వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు, ఇతర రాష్ట్రాల మంత్రులు, వివిధ రాష్ట్రాల శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

ఎం.ఎస్.ఎం

**SWACHH BHARAT MISSION**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజాసేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జన్ సేవా సే దేశ్ సేవా మంత్రంతో ప్రభుత్వం సేవా సంకల్ప్ ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. సేవా, సుపరిపాలన లక్ష్యాలతో 2047 నాటికి వికసిత్ భారత్ సాధన దిశగా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ ప్రత్యేక ప్రచారంలో భాగంగా , స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా క్షేత్రస్థాయిలో వచ్చిన సామాజిక , ఆరోగ్యకరమైన మార్పులపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. పరిశుభ్రత అనేది కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమంగా మాత్రమే మిగిలిపోకుండా , ప్రజలందరి

జీవితాల్లో ఒక భాగం కావాలని , దానిని అలవాటుగా మార్చుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆకాంక్షించారు. పారిశుధ్యం , పర్యావరణ పరిశుభ్రత ద్వారా ప్రజల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, సామాజిక సాధికారతకు ఇది బలమైన పునాదిగా నిలుస్తోందని పేర్కొన్నారు.

సేవా సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా, స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా జార్ఖండ్ రాష్ట్రంలో వచ్చిన మార్పులపై ఆకాశవాణి ప్రత్యేక కథనం ప్రసారం చేసింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపుతో జార్ఖండ్‌లోని గ్రామాలు, నగరాల్లో పారిశుధ్య ఉద్యమం శరవేగంగా విస్తరించింది. రాష్ట్రంలో 91 శాతానికి పైగా గ్రామాలు ఓడీఎఫ్ ప్లస్ హోదాను సాధించి, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై దృష్టి సారించాయి.

గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు 42 లక్షల మరుగుదొడ్లు నిర్మించడం వల్ల మహిళలకు ఆత్మగౌరవం, రక్షణ లభించాయని కథనం పేర్కొంది. మరోవైపు , 'గోబర్ధన్' పథకం ద్వారా వ్యర్థాల నుంచి బయోగ్యాస్ తయారుచేస్తూ గిరిజన ప్రాంతాల గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నారు. పరిశుభ్రత పట్ల పెరిగిన ఈ అవగాహన ప్రజల ఆరోగ్యాన్ని పెంచడమే కాకుండా, వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనకు బలమైన పునాదిగా నిలుస్తోందని వెల్లడించింది.

NSD

**RAJNATH - BENGALURU VISIT**

హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తయారుచేసిన యుద్ధ , శిక్షణ విమానాలను భారత వైమానిక దళానికి , పవన్ హన్స్ సంస్థకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ బెంగళూరులో అందజేశారు. ఈ సందర్భంగా వైమానిక దళానికి రెండు తేజస్ శిక్షణ విమానాలతో పాటు, తొలి హెచ్‌టీటీ-40 బేసిక్ ట్రైనర్ విమానాన్ని హెచ్ఏఎల్ అధికారికంగా అందించింది. పవన్ హన్స్‌కు నాలుగు 'ధ్రువ్ నెక్స్ట్ జనరేషన్ ' హెలికాప్టర్లను పంపిణీ చేసింది. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందిన హెచ్‌టీటీ- 40 విమానాలు పైలట్ల శిక్షణలో ఆత్మనిర్భరతను పెంచనుండగా , ధ్రువ్ హెలికాప్టర్లు పౌర విమానయాన రంగాన్ని మరింత బలోపేతం చేయనున్నాయి.

NSD

**EAM BHUTAN JOINT STATEMENT**

భూటాన్ అభివృద్ధి లక్ష్యాలు, ప్రాధాన్యతలకు భారత్ మద్దతు ఇస్తోందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ తెలిపారు. మూడు రోజుల పాటు భూటాన్‌లో పర్యటించిన జరిపిన మంత్రి, ఆ దేశ విదేశాంగ మంత్రి లియోన్‌పో డి.ఎన్. ధుంగ్యేల్‌తో కలిసి ద్వైపాక్షిక సహకారంతో పాటు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై విస్తృతంగా సమీక్షించారు. ఈ పర్యటనలో భాగంగా ఇరు దేశాల మంత్రులు కలిసి పలు సంక్షేమ , అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. విద్యుత్ రంగంలో సహకారాన్ని మరింత పటిష్టం చేసుకుంటూ , భూటాన్‌లోని జలవి ద్యుత్ ప్రాజెక్టుల కోసం 4 వేల కోట్ల రూపాయల రుణ సాయం ఒప్పందం కుదుర్చుకున్నాయి . మరోవైపు , భూటాన్ పౌరులు భారతీయ డిజిటల్ నెట్‌వర్క్ ద్వారా సులభంగా చెల్లింపులు జరిపేలా యూపీఐ ఆధారిత చెల్లింపు సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. తన పర్యటనలో భాగంగా విదేశాంగ మంత్రి -భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గ్యెల్ వాంగ్‌చుక్ , ఆ దేశ ప్రధానమంత్రి దాషో షెరింగ్ తోబ్గేలను కూడా మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

NSD

**INDIA-NEPAL-IGSC MEET**

భారత్, నేపాల్ దేశాల మధ్య వాణిజ్య ఉత్పత్తుల మార్కెట్ ను మరింత సరళతరం చేయడం , ద్వైపాక్షిక సంబంధాలను పటిష్టం చేయడంపై ఇరుదేశాలు విస్తృతంగా చర్చించాయి. 'వాణిజ్యం, రవాణా, వ్యాపార నియంత్రణల పరస్పర సహకారం'పై ఏర్పాటైన రెండు రోజుల సమావేశం నిన్నటితో ముగిసింది. ఈ భేటీలో మార్కెట్ సౌలభ్యాలు , కస్టమ్స్ క్లియరెన్స్, ఆహార భద్రతా ప్రమాణాలు, సరిహద్దు మౌలిక వసతులు , రైలు-రోడ్డు అనుసంధానతతో పాటు అనధికారిక వ్యాపారాన్ని అరికట్టే అంశాలపై చర్చలు జరిగాయి.

NSD

**REV. ASIAN GAMES - JAPAN**

జపాన్‌లోని నిషిన్‌లో గల 'కోరోగి అథ్లెటిక్ పార్క్' వేదికగా జరుగుతున్న 2026 ఆసియా క్రీడల్లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న భారత మహిళల క్రికెట్ జట్టు ఈరోజు తన తొలి

మ్యాచ్ ఆడనుంది. హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని టీమిండియా , ఆతిథ్య జపాన్ జట్టుతో తొలిసారి తలపడుతుంది.

NSD

**CRICKET-IND VS AFG**

ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో నిన్న అఫ్గానిస్థాన్‌తో జరిగిన మూడో, చివరి టి20 క్రికెట్ మ్యాచ్‌లో భారత్ 127 పరుగులతో విజయం సాధించింది, 3-0 తేడా తో సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన అఫ్గానిస్థాన్‌ను భారత బౌలర్లు 14.1 ఓవర్లలో కేవలం 94 పరుగులకే ఆలౌట్ చేశారు. భారత బౌలర్లలో నితీష్ కుమార్ రెడ్డి, రవి బిష్ణోయ్ చెరో 3 వికెట్లు పడగొట్టారు. అక్షర్ పటేల్ 2 వికెట్లు, జస్ప్రీత్ బుమ్రా, యష్ ఠాకూర్ తలో వికెట్ తీశారు.

**NSD**

**IMD**

బీహార్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, సిక్కిం, కేరళ, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అలాగే ఉత్తరాఖండ్, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, మధ్యప్రదేశ్, కొంకణ్, గోవా, కర్ణాటక, లక్షద్వీప్ ప్రాంతాల్లో ఉరుములు , మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. వచ్చే రెండు రోజుల పాటు తమిళనాడు , పుదుచ్చేరి, కారైకాల్, కేరళ, మాహే, ఈశాన్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు, అండమాన్ నికోబార్ దీవులలో కూడా ఇదే విధమైన వాతావరణ పరిస్థితులు నెలకొంటాయని ఆ శాఖ పేర్కొంది.

NSD

**UDHAMPUR-OPERATIONS**

జమ్మూ కాశ్మీర్‌లోని ఉధమ్‌పూర్ జిల్లా, మజాల్తా ప్రాంతంలో చేపట్టిన ఆపరేషన్ సోహన్ విజయవంతం కావడంపై భద్రతా దళాలను నార్తర్న్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ప్రతీక్ శర్మ అభినందించారు. భారత సైన్యం, జమ్మూ కాశ్మీర్ పోలీస్ లు , CRPF బలగాలతో కలిసి చేపట్టిన ఈ సంయుక్త ఆపరేషన్‌లో ఇద్దరు జైషే మహమ్మద్ ఉగ్రవాదులు హతమయ్యారు.

NSD

**JPC - FCRA**

The first meeting of the Joint Parliamentary Committee on the Foreign Contribution (Regulation) Amendment Bill, 2026, will be held in New Delhi today. The Committee will receive a briefing from representatives of the Ministry of Home Affairs on the provisions of the Bill. Both Houses of Parliament, on 12th August, gave their nod to referring the Foreign Contribution (Regulation) Amendment Bill, 2026, to a Joint Parliamentary Committee for further scrutiny. The Bill seeks to amend the Foreign Contribution (Regulation) Act, 2010, with the objective of making the use of foreign contributions more transparent and accountable. The Committee comprises 21 members from the Lok Sabha, nominated by the Speaker, and 10 members from the Rajya Sabha, nominated by the Chairman.

**BISHAL :: KAVITA DP-I 18.09.2026**

**RAJNATH - BENGALURU VISIT**

Union Defence Minister Rajnath Singh will grace the handing over ceremony of HAL platforms to the Indian Air Force and Pawan Hans in Bengaluru today. The public sector aviation manufacturer HAL will hand over two LCA FoC trainer aircraft to IAF, four Dhruv Next Generation helicopters to Pawan Hans and the first HTT 40 basic trainer aircraft to the Indian Air Force. A contract for 16 LCA fighter aircraft and four twin seaters in FoC configuration was placed in 2010. HAL plans to deliver 29 MK1A twin seater LCA aircraft to the IAF by 2033-34. The handing over of Dhruv NG marks its induction into the civil aviation segment. It is India's first indigenously produced civil helicopter that meets AS-4 requirements, making it suitable for civilian roles including offshore operations. HTT 40 that expands to Hindustan Turbo Trainer 40 is an indigenously designed and developed basic trainer aircraft with modern cockpit and avionics suite. HAL has a contract to supply 70 HTT 40 aircraft to the Ministry of Defence. The induction of HTT 40 aircraft will strengthen India's self-reliance in military pilot training in the Indian Air Force.

**<>SUDHINDRA/ BENGALURU/MAIL/1128**

**BISHAL :: KAVITA DP-I 18.09.2026**

**SWACHH BHARAT MISSION**

Prime Minister Narendra Modi is completing 25 years in public service, a journey defined by the mantra of 'Jan Seva Se Desh Seva' and a continued commitment to public service that remains steadfast even today.

Guided by this vision of Seva and Sushasan, the Government is continuously working towards achieving the goal of a Viksit Bharat by 2047. Through inclusive development and social empowerment, this commitment is bringing transformative changes in the lives of people. On this occasion, we are broadcasting a special series of the Seva Sankalp campaign. In this special series of the Seva Sankalp campaign, today we examine the social and health-related changes taking place on the ground through the Swachh Bharat Mission.

**MAHVISH RAHMAN**

*Launched under the leadership of Prime Minister Narendra Modi, the campaign has transformed cleanliness into a people's movement, from remote villages to urban areas across Jharkhand. More than 91 percent of the villages in the state have been declared ODF Plus, where focused efforts are now underway on solid and liquid waste management. Calling upon every citizen to make cleanliness a part of their habits and values, Prime Minister Narendra Modi has said that cleanliness is not merely a programme; it should become a part of our lives.*

**SOUND BITE - PRIME MINISTER**

**VO-2**

*Inspired by the Prime Minister's vision, the construction of nearly 42 lakh "Izzat Ghar", or household toilets, in rural areas of Jharkhand has helped ensure dignity and safety for women. At the same time, in the remote tribal areas of the state, initiatives under the Gobardhan scheme to convert waste into wealth and produce biogas are contributing to strengthening the rural economy. Rural women in Ranchi who have directly benefited from the Swachh Bharat Mission shared their happiness over the significant changes brought about in their areas.*

**SOUND BITE - BENEFICIARY**

*Under the Swachhata Hi Seva campaign, more than five thousand Swachhata Target Units and garbage-vulnerable locations in Jharkhand have been cleaned on a large scale this year. This new consciousness towards cleanliness has not only improved people's health and quality of life, but has also strengthened the foundation of Viksit Bharat @2047 by translating the resolve of "prosperity through cleanliness" into reality.With Karmveer, Mahvish Rahman, Akashvani News, Ranchi.*

**MAHVISH RAHMAN, RANCHI, MAIL/0941**

**BISHAL DP-I 18.09.2026**

**INDIA-NEPAL-IGSC MEET**

India and Nepal discussed measures to facilitate greater market access for products of both countries. The Ministry of Commerce and Industry in a statement said that during the two day meeting of Inter-Governmental Sub-Committee (IGSC) on Trade, Transit and Cooperation to Control Unauthorized Trade which concluded yesterday both sides reviewed a wide range of issues. It was related to market access, Customs and trade facilitation, standards, food safety, border infrastructure, rail and road connectivity and other trade-related matters. The Indian delegation was led by Joint Secretary in the Department of Commerce, Ujjwal Kumar Ghosh, while the Nepali delegation was led by Joint Secretary in the Ministry of Industry, Commerce and Supplies, Buddha Bahadur Gurung. The meeting focused on facilitating legitimate trade while strengthening mechanisms to ensure compliance with applicable rules and prevent misuse of preferential trade arrangements. Both sides also reviewed rail and road connectivity, movement of freight, Integrated Check Posts and land-port infrastructure. The discussions focused on improving the utilisation of existing infrastructure and addressing operational bottlenecks affecting bilateral and transit trade. The Ministry said that India and Nepal share close historical, cultural and economic ties and the discussions at the IGSC are expected to further strengthen bilateral trade, transit connectivity and economic cooperation between the two countries.

**<><>SAUMYA/ANUPAM/1032 HRS**

**SHUKLA DP-II 18.09.2026**

**REV. ASIAN GAMES - JAPAN**

The Asian Games 2026 gets underway for the Indian women's cricket team as the Harmanpreet Kaur-led side takes on the hosts Japan for the first time in their history. The defending Asian Games champions will begin their gold-medal defense in a straight knockout fixture at Korogi Athletic Park in Nisshin, Japan.

**SANYUKTA/ANI/0925**

**IMD**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall in Bihar, Odisha, Sub Himalayan West Bengal, Sikkim, Kerala and Rajasthan today. Met Department has predicted thunderstorms accompanied by lightning

and gusty winds in Uttarakhand, Andhra Pradesh, Chhattisgarh, Gujarat, Madhya Pradesh, Konkan, Goa, Karnataka and Lakshadweep today. Similar weather conditions are expected over Tamil Nadu, Puducherry, Karaikal, Kerala, Mahe, parts of North East India and Andaman and Nicobar islands during the next two days. Weather Agency has forecast a partly cloudy sky in the national capital today.

**BISHAL :: KAVITA DP-I 18.09.2026**

**UDHAMPUR-OPERATIONS**

**Northern Army Commander Lieutenant General Pratik Sharma commends White Knight Corps for successfully neutralizing two Jaish Terrorists under Operation Sohan in Udhampur**

Army Commander Northern Command, Lieutenant General Pratik Sharma, complimented White Knight Corps for their swift, precise and professional action in neutralizing two terrorists during Operation Sohan in Majalta area of Udhampur district. Akashvani Jammu Correspondent reports that the successful intelligence-based operation, conducted in seamless synergy with J&K Police and CRPF, once again underscores the strength of joint inter-agency coordination in the Counter Terrorism grid. The successful operation led to elimination of two Jaish terrorists and arrest of one OGW besides recovery of arms and ammunition. Meanwhile, MLA Udhampur East, RS Pathania also lauded the security forces for carrying out a successful counter insurgency operation.

**<>N. GULSHAN RAINA/JAMMU/ MAIL/ 1002**

**BISHAL DP-II 18.09.2026**

**EAM BHUTAN JOINT STATEMENT**

External Affairs Minister Dr. S. Jaishankar has reaffirmed India's support for Bhutan's developmental goals and priorities. During his official visit to Bhutan from 16th to 18th September, Dr. Jaishankar and his Bhutanese Counterpart Lyonpo D. N. Dhungyel reviewed all aspects of bilateral cooperation, besides regional and international issues of mutual importance. The two sides appreciated the progress in strengthening the special and multi-faceted India-Bhutan partnership.

Both the Ministers also jointly inaugurated and launched several development projects. These included the 65-bedded Gyaltsuen Jetsun Pema Mother and Child Hospital in Mongar, the Jaganathan Bridge on the

Samdrup Jongkhar-Trashigang Highway, and the transfer of 43 jersey cows from India to the National Cattle Breeding Centre in Bumthang. India also handed over 54 electric vehicles to the Bhutanese Government. The ministers also laid the foundation stone for the 500-kilowatt Lunana Hydropower Project.

During the meeting, the two sides also expressed satisfaction at the implementation of the Joint Vision on Energy Partnership of March 2024, and recalled the recent strides in energy cooperation, including the inauguration of the 1020 MW Punatsangchhu-II Hydroelectric Project (HEP). It also includes signing of its Tariff Protocol, and the resumption of dam construction of 1200 MW Punatsangchhu-I HEP. They welcomed the signing of the Agreement on concessional Line of Credit of 4000 crores rupees for energy projects in Bhutan. They also welcomed the active engagement of Indian companies in hydropower projects in Bhutan, adding dynamism to the existing energy cooperation.

The Ministers also welcomed the operationalisation of a UPI-based facility, enabling Bhutanese nationals to make digital payments in India using Bhutanese mobile applications.

During his visit, Dr. Jaishankar also called on the King of Bhutan Jigme Khesar Namgyel Wangchuck and Bhutanese Prime Minister Dasho Tshering Tobgay.